నూతన కమిటీ ఎన్నిక



మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి. మానిక్‌రెడ్డి, ప్రధాన కార్యదరిశగా కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి. నాగిరెడ్డి, సభ్యులుమధుసూధన్‌రాజు, రత్నారావు,చెన్న కేశవ, భిక్షపతి, లక్ష్మీ నారాయణ,భిక్షపతి గౌడ్, బుచ్చిబాబు, ప్రసాద్, నారాయణ, బలరామ్, రామనాథం, జానకిరామ్, గణేష్, మహేష్, రమేష్‌గౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి రామకృష్ణ హైస్కూలులో చదువుకున్న పూర్వ విద్యార్థులు, చిన్నానాటి మిత్రులు కలిసి నవ్యశ్రీ ఫౌండేషన్ అనాథ శరణాలయంలో నిత్యావసర సరుకులైన బియ్యం, మంచి నూనె, కందిపప్పు ఏకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, సురేందర్, వినోద్, మనోహర్, దుషంత్, చిన్ననాటి స్నేహితురాళ్ల పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు



నృత్య రూపకాలతో ఆకట్టుకున్న కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ విద్యార్థులు..

నిజాంపేట్: దుండిగల్ మున్సిపల్ మల్లపేట్‌లోని ఎస్.ఎం.నర్సింగ్ రావు గార్డెన్స్‌లో కళారాధన కూచిపూడి డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. తెలుగు విశ్వవిద్యాలయ డ్యాన్స్ విభాగం హెడ్ డాక్టర్ వనజా ఉదయ్, అఖిల భారత సాహిత్య పరిషత్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ టీచర్ లక్ష్మీ, అన్నపూర్ణ క్యాప్షన్స్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ కొడాలి, వన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ మహేష్‌రెడ్డి మర్రి, డాక్టర్ రంజిత, డాక్టర్ రంజిత్ నాదెండ్ల, టీఎస్ఎంఎస్‌డీసీ మాజీ ఛైర్మన్ పర్యాద కృష్ణ మూర్తి, విశ్రాంత తెలుగు పండిట్‌లు డాక్టర్ పర్యాద సరళ, సులోచన, విశ్రాంత ఆర్టీసీ అధికారి మదనగోపాలస్వామి, కూచిపూడి డ్యాన్స్ మాస్టార్ పట్లూరి జయంతి తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన భారీ చెట్టు



భాగ్యనగర్‌కాలనీలో కూలిన భారీ చెట్టు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భారీ చెట్లు నేలకూలాయి. చెట్టు దగ్గరలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండటంతో స్తంబాలు కూడా విరిగిపోయాయి. వర్షం కారణంగా ఆ ప్రదేశంలో ఎవరూ లేకపోవటంతో ఎలాంటి ప్రాణహాని జరగకపోవటంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. విద్యుత్ సిబ్బంది చెట్టు కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



బాలాజీనగర్ డివిజన్ శక్తి నగర్‌లో వరద నీరు



సఫ్దార్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం, జెడ్‌సి అపూర్వ చౌహాన్



రాజీవ్ గాంధీ నగర్‌లో ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు



మోతీనగర్ నుంచి యూసుఫ్ గూడకు వెళ్లే ప్రధాన రహదారిలో నేలకొరిగిన భారీ చెట్టు

భారీ వర్షం..

జనజీవనం అస్తవ్యస్తం

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో అతలాకుతలం

నీట మునిగిన పలు కాలనీలు, బస్తీలు...
కూలిన చెట్లు.. విద్యుత్ సరఫరాకు అంతరాయం
ఇళ్లల్లో నీరు చేరటంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం



లోతట్టు ప్రాంతాల్లో వర్షం కురిసి ఇబ్బందుల పడ్డ వారికి అన్నదానం చేసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వసంత్‌నగర్ సొసైటీ కార్యాలయం వద్ద విరిగిన భారీ చెట్టు



గాయత్రినగర్‌లో నేలకొరిగిన భారీ చెట్టు

కూకట్‌పల్లి (జోన్‌బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. పలు కాలనీ, బస్తీలలో వరద నీరు చేరి ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ఇబ్బందులకు గురి చేశాయి. కొన్ని కాలనీల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కొరిగి పోయి సతమతమయ్యారు. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో అపార్టుమెంట్‌లు, ఇళ్లలోని వారు ఇబ్బందులకు గురయ్యారు. సెల్లార్‌లలో నీరు పేరుకుపోవటంతో మోటార్లతో బయటకు పంపాల్సిన పరిస్థితి నెలకొంది. గాలి, వానకు ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు కాలనీల్లోని రహదారుల్లో నీరు నిలిచిపోవటంతో రాకపోకలు సాగించటానికి ఇబ్బందులు ఎదురవటంతో స్థానికులు అల్పాహారం అందించారు.

- కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, హైదర్‌నగర్, మూసాపేట, ఆల్విన్‌కాలనీ, మోతీనరగ్, బోయినపల్లి, బాలానగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు నానా అవస్థలకు గురయ్యారు.
- మైసమ్మ చెరువులో కెమికల్ నురుగు ప్రవహించటంతో స్థానికులు దుర్గంధం, దుర్వాసనకు అస్వస్థతకు గురయ్యారు.
- వసంత్‌నగర్, భాగ్యనగర్ కాలనీలో భారీ వృక్షాలు కూలటంతో కాలనీ వాసుల సమాచారంతో జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది చెట్లు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.
- కూకట్‌పల్లి రిలయన్స్ స్మార్ట్ ఎదురుగా చెట్టు కూలి బయట పార్కింగ్ చేసిన కారుపై పడింది.
- సఫ్దార్‌నగర్‌లో ప్రైవేట్ పాఠశాలలో వసతి భోజనం ఏర్పాట్లు చేశామని కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ పేర్కొన్నారు.
- బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్‌నగర్, శక్తి నగర్‌లలో జలమయమైన లోతట్టు ప్రాంతాలను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు బస్తీ నాయకులతో కలిసి పరిశీలించారు. వర్షపు నీటిని మోటార్ల సహాయంతో తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.
- కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డులో జన సంచారం తగ్గి వర్షం నీటితో జలమయంగా మారింది. వసంత్ నగర్ కాలనీలో మూడు చోట్ల చెట్టు కూలడంతో కాలనీ వాసుల సమాచారంతో సిబ్బంది చెట్లను రోడ్డుకు అడ్డుగా లేకుండా తొలగించారు.
- కేపీహెచ్‌బీ 5వ ఫేజులో రోడ్డుకు అడ్డుగా చెట్టు కూలి పోవటంతో స్పందించిన సిబ్బంది తొలగించారు. ఏఈ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో వర్షం కారణంగా తలెత్తే ఇబ్బందులను గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక మాన్‌సూ బృందం పనిచేస్తున్నది.
- అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్,రాజీవ్ గాంధీ నగర్‌లలో కురిసిన భారీ వర్షానికి ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరాయి.
- కూకట్‌పల్లి ఎమ్మెల్యేమాధవరం కృష్ణారావు ఇంటింటికి భోజనాలను పంపిణీ చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే ఫోన్ చేయాలని తెలిపారు.
- గాయత్రినగర్ 60 ఫీట్ల రోడ్డులో ఆదివారం మధ్యాహ్నం భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది.
- సమస్యను గాయత్రినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఏఈ శ్రీనివాస్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే సిబ్బందితో నాలుగు గంటల పాటు శ్రమించి నేలకొరిగిన చెట్టును తొలగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.



కూకట్‌పల్లి రిలయన్స్ స్టార్ట్ ఎదురుగా కారుపై పడిన భారీ చెట్టు

మైసమ్మ చెరువు నుంచి అలుగ మీదుగా వచ్చే నటిలో గూడ్స్ షెడ్ రోడ్డులో ప్రవహించిన నురుగు

గూడ్స్‌షెడ్ రోడ్డులో నాలా నుంచి తొలగించి చెత్తా చెదారం



సఫ్దార్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరును వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్న మాన్‌సూన్ టీం సిబ్బంది

భారీ వర్షాలతో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదర్‌నగర్ అంబీర్ చెరువు ఔట్‌లెట్‌ను పరిశీలించిన కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున భారీ వర్షాల కారణంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు ఔట్‌లెట్ స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అంబీర్ చెరువు పూర్తిగా నిండు కుండల నిండుకుందని, ఔట్ లెట్ వద్ద పరిస్థితి, చెరువు కట్ట సామర్థ్యాన్ని పరిశీలించటం జరిగిందని, ఔట్ లెట్ ద్వారా వెలువడుతున్న నీటి ప్రవాహం ద్వారా చెరువు దిగువుల గల కాలనీలు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, తూమును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. భారీ వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని జీహెచ్‌యంసి అధికారులు, ఎలక్ట్రికల్, మాన్‌సూన్ ఎమర్జెనీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సహాయర చర్యలు ముమ్మరంగా చేపట్టాలని, లోతట్టు కాలనీలు, ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. ముంపుకు గురైన కాలనీల్లో మోటర్ల ద్వారా నీటిని తొలగించి యధాస్థితికి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

సాయిసాగర్ ఎన్‌క్లేవ్‌లో పర్యటించిన కార్పొరేటర్

ఓల్డ్ బోయిన్‌పల్లి: సాయిసాగర్ ఎన్‌క్లేవ్‌లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా వర్షాలు కురుస్తుంటే సాయిసాగర్ కాలనీ వాసులు భయం భయంగా జీవించే వారని ఈ సారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశామని అన్నారు. సమస్యను పరిష్కారించేందుకు ఎమ్మెల్యే సహకారంతో రూ. 8.5 కోట్లతో నాలా ను నిర్మించి అభివృద్ధి చేసి ఇబ్బందులను తొలగించామని అన్నారు. కాలనీ వాసులు కెపి అనిల్, ప్రకాశ్ బండారి, ప్రదీప్ బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



సాయిసాగర్ ఎన్‌క్లేవ్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

నేలకూలిన చెట్లు.. భయాందోళనలో ప్రజలు



జాగృతి కాలనీలో..



నేలకూలిన చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

ఓల్డ్ బోయిన్‌పల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న బారీ వృక్షాలు నేలకూలడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నేల కూలిన వృక్షాలు విద్యుత్ తీగలపై పడటంతో ప్రజలు తీవ్ర అందోళన చెందారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని కలింగ ఎన్‌క్లేవ్, సమతానగర్ కాలనీ, వల్లబ్‌నగర్, జాగృతి కాలనీ ప్రాంతాలలో భారీ చెట్లు నేలకూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఒక ఇంటిపై చెట్టు చెట్టు నేల కూలడంతో ప్రజలు కంటిమీద కునుకు లేకుండా రాత్రంతా జగారం చేశారు. ఈ విషయం తెలసుకున్న స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సంఘటన స్థలాలకు చేరుకుని అధికారులకు సమాచారం ఇచ్చి తక్షణమే చెట్లను తొలగింపు చర్యలను చెపట్టారు. కాగా విద్యుత్ పునరుద్ధరణకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. వృక్షాలు నేలకూలిన సమయంలో ప్రజల రాకపోకలు ఉండిఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని వాహనాలు, తత్కాలిక వ్యాపార షెడ్లు కూలి పోయ్యాయని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. నాయకులు, ప్రజలు, అధికారులు కలసి రాకపోకలు, విద్యుత్ సరఫరాను పునరుద్దరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయమైన రహదారులు...



ఓల్డ్ బోయిన్‌పల్లిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులు గోదారులుగా మారాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడింది. బృందావన్ కాలనీ, మల్లికార్జుననగర్, కలింగ ఎన్‌క్లేవ్, అంజయ్య నగర్, హస్మత్‌పేట తదితర ప్రాంతాలలో రహదారులు వర్షపునీటిలో మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్లు కాలనీలలోని రోడ్లు చిన్నపాటి చెరువును తలపిస్తున్నాయి. ఈ కారణంగా రోడ్లపై ఎక్కడ గొయ్యిందో, ఎక్కడ మ్యాన్‌హోల్ ఉందో తెలీక ఇబ్బందులు పడ్డారు. బస్తీలలో నీళ్ల వెళ్లడానికి సరియైనా సదుపాయం లేక రోడ్లపై ఎక్కడి నీళ్ల అక్కడే నిలిచిపోయాయి.